ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 9-12-2025 | పేజీలు: 16

## ఇచ్చోడ లో ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



**ఇచ్చోడ, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కేంద్రంలో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆల య 11వ వార్షికోత్సవం ఘ ఐంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహంతో పట్టణంలో శోభా యాత్ర నిర్వహించారు. అయ్య ప్ప నామస్మరణతో ఇచ్చోడ మారు మ్రోగింది. ఈ కార్య క్ర మంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం గ్రామ స్తులు గోల్డెన్ లీఫ్ స్కూల్ యా జమాన్యం నిర్వహించిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొ న్నా రు. ఆలయానికి విచ్చేసిన ఎ మ్మెల్యే కి ఆలయ సభ్యులు స న్మానించారు. అనంతరం అ న్నదాన కార్యక్రమం నిర్వహిం చిన గోల్డెన్ లీఫ్ యాజమాన్యా నికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అని ల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజ లందరూ భక్తి మార్గంలో నడ వాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారాని కై ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ

- బాధితుల ఫిర్యాదులను స్వీక రించి, అధికారులకు ఫోన్ ద్వా రా సూచనలు
- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే
- 17 ఫిర్యాదుల స్వీకరణ, పరి ష్కారానికి సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా ప్రజలు సు దూర ప్రాంతాల వారు జిల్లా కేం ద్రంలోని పోలీస్ ముఖ్య కార్యా లయంలో సమస్యల పరిష్కా రానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ ని సంప్రదించారు. యధావిధిగా ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కా ర్యాలయం లో గ్రీవెన్స్ డే కార్య క్రమం నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ము ఖ్య అధికారిని కలవడానికి వ చ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని, సంబంధిత పోలీస్ అధి కారులకు ఫోన్ ద్వారా ఆదేశా లిచ్చి త్వరితగతిన పరిష్కరిం చాలని సూచించారు. బాధితు ల సమస్యలను పరిష్కరించి నప్పుడు, సత్వర న్యాయం చే సినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుం దని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీ సు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధు లను నిర్వర్తిస్తుందని సూచిం చారు. అందిన ఫిర్యాదులలో భూ సమస్యలు, నకిలీ దస్త్రా వేజులతో రిజిస్ట్రేషన్ల సమస్య లు, కుటుంబ కలహాలు, భా ర్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదిత ర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదా లు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధి కారులకు ఆదేశించారు. ఈ కా ర్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధి కారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నా రు.

## రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న జిల్లా ఎన్నికల యంత్రాంగం

- ఈవిఎం లను పరిశీలించిన మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్
- రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు
- సర్పంచ్ 111 పదవులకు 336 మంది
- వార్డ్ మెంబర్ల 873 పదవులకు 2059 మంది



6లో

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి)** మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక డ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధి కారులను ఆదేశించారు. సోమ వారం జడ్పీ సమావేశ మంది రంలో రెండవ, మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల స్టే జ్– 2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఎన్నికల నిర్వహణలో స్టేజి –2 రిటర్నింగ్

మిగతా 2లో



# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల పాత్ర కీలకమైందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని అధికారు లను ఆదేశించారు. గ్రామపం చాయతీ ఎన్నికలలో భాగంగా రెండవ విడత లోని ఆదిలా బాద్ గ్రామీణం పదరర్ఝుజ మావల, బేలా, జైనథ్, సాత్నా ల, భోరాజ్, తాంసీ, భీంపూర్, మూడవ విడత లోని బోథ్, సోనాల, బజార్ హ హ త్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, తలమడుగు మండలాల స్టేజ్%-%2 అధికారులు ప్రతి అంశాన్ని క్షున్నంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ పూర్తి చేసి ఫలితాలు %ు% -పోల్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. నిర్ణిత ప్రొఫార్మాల ప్రకారం ప్రక్రియ పూర్తి చేసి రెసెప్షన్ కేంద్రంలో అందజేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని వివరించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం, అభ్యర్థుల మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ నిబంధనల పరిశీలన, ఖర్చుల వివరాలు నమోదు, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్, ఇతర సంబంధిత అంశాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదేదని తెలిపారు. ఈ నెల 14 వ తేదీన రెండవ విడత పోలింగ్, 17 న మూడవ విడత పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ కేంద్రాలకు నంబరింగ్ వేయాలని, ఎక్కువ వార్డులు ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ల ద్వారా ఓటర్లకు సమాచారం తెలియజేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను ఒక రోజు ముందే సందర్శించి విద్యుత్, మరుగుదొడ్డి, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు చూసుకోవాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడానికి 18 రకాల గుర్తింపు పత్రాలు ఉన్నాయని, వాటిని ఏదైన ఒక గుర్తింపు కార్డు తమ వెంట తీసుకురావాలని ఓటర్లకు తెలియజేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వీధుల్లో ఉన్న ఉద్యో గులు పోస్టల్ బ్యాలెట్ ను ఉప యోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి):** ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బం ది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలె ట్ ద్వారా ఓటు హక్కు విని యోగించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమ వా రం ఉట్నూర్, ఇంద్రవెల్లి మండ లాల్లో పోస్టల్ బ్యాలెట్ సహా య కేంద్రాలను, పోలింగ్ సా మాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలించి అధికారు లకు ఆయన పలు సూచనలు చేశారు.ముందుగా ఉట్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సహాయ కేంద్రంలో పోలింగ్ ప్రక్రి యను, ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లోని గిరిజన సంక్షేమ శాఖ బా లికల జూనియర్ కళాశాల వద్ద పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూష న్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, గ్రామపంచాయతీ ఎన్నిక ల విధుల్లోని సిబ్బంది తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించాల ని సూచించారు. ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కళా శాల వద్ద పోలింగ్ సామాగ్రి డి స్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన కౌంట ర్లు ఏర్పాటు చేసి, ఎలాంటి ఇ బ్బందులు తలెత్తకుండా అవస రమైన సిబ్బందిని



నించుకోవా లని అన్నారు. భోజన వసతి, బ్యాలెట్ బాక్స్ ల వివరాలు అ డిగి తెలుసుకున్నారు. అనంత రం ఇంద్రవెల్లి ఎంపీడీవో కార్యా లయంలో పోస్టల్ బ్యాలెట్ సహాయ కేంద్రంలో పోలింగ్ ప్రక్రి యను, ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ను ఏ ర్పాట్లను పరిశీలించి అధికారు లను వివరాలు అడిగి తెలు సుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ముందస్తు ఏర్పా ట్లు పరిశీలించుకొని, సందేహా ల నివృత్తి కోసం మాస్టర్ ట్రైన ర్ ల సహాయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఉట్నూ ర్, ఇంద్రవెల్లి మండలాల ఎంపీ డీవోలు రామ్ ప్రసాద్, జీవన్ రెడ్డి, తహసిల్దార్ ప్రవీణ్, ఏం. ప్రవీణ్, ఆర్ఓలు, అధికారులు, పోలింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవాలు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రారంభించి 2 సంవత్సరాలు పూర్తయిన సం దర్భంగా, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని ఎన్ టి ఆర్ చౌక్ లో ప్రజా విజయోత్సవ వేడుక లు నిర్వహించారు. కాంగ్రెస్ ప్ర భుత్వం ఆధ్వర్యంలోని ప్రభు త్వం ప్రజల సంక్షేమం కోసం కృ షి చేస్తోందని, ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్ప ష్టం చేశారు. 200 యూనిట్ల ఉ చిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం గారిబోళ్లకు రే షన్ కార్డులు విద్యార్థులకు ఉద్యోగలు మహిళాలకు ఉచి త బస్ ప్రయాణం రైతులకు ఒ కే సరి రుణమాఫీ, ఇతర పథ కాలు, ప్రజల పాలనలో కొన సాగుతున్నాయి. ఈ కార్య క్రమం లో డీసీసీ అధ్యక్షులు న రేష్ జాదవ్ మాజీ డీసీసీ అధ్య క్షులు సాజీద్ ఖాన్ టీపీసీసి మాజీ ప్రధాన కార్యదర్శి గంద్ర త్ సుజాత, మైనారిటీ నాయ కులు తదితరులు పాల్గొన్నా రు





# బ్యాట్ గుర్తు కే ఓటు వేయండి

**బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లోక సౌజన్య -కరుణాకర్ రెడ్డి ని గెలిపించండి**

**ప్రచారం లో పాల్గొన్నా బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిలుకురి జ్యోతి రెడ్డి**

**ఆదిలాబాద్ టౌన్ , డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) :** బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆశీస్సులతో జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ మనిషిగా ముందుకు వచ్చి పోటీ చేస్తున్న లోక సౌజన్య – కరుణాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని దీపాయిగూడ లో శనివారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర నాయకురాలు చిలుకూరి జ్యోతి రెడ్డి గ్రామ ప్రజలను కోరారు. వారు ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసు కుంటూ వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇస్తూ ముందు కెళ్తున్నారు. రోజు రోజుకు బీజేపీకి ప్రజాదరణ పెరిగిపోతుందని గ్రామం అభివృద్ధి చెందా లంటే అది కేవలం బీజేపీ తోనే సాధ్యమని బ్యాట్ గుర్తు అభ్యర్థికే ఓటు వేయాలని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి లోక సౌజన్య -కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇది వరకు ఎంపీటీసీ గా గ్రామ ప్రజలకు సేవలందించానని, ఇంకా గ్రామన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృషితో గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రతీ క్షణం కష్ట సుఖాల్లో ప్రజల మధ్యలో ఉండి తమ సొంతింటి బిడ్డగా సైనికుడిగా ముందుండి అండగా ఉంటానని ఎన్నికల ప్రచారంలో అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు ప్రచారాన్ని నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా నన్ను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తూ వార్డ్ మెంబర్లను కూడ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళలు ఆత్మరక్షణ కోసం అన్ని విద్యలు నేర్చుకొని ఉండాలి

**ఇచ్చోడ, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** మహిళలు ఆత్మరక్షణ కోసం అ న్ని విద్యలు నేర్చుకొని ఉండా లని ఆ కళాశాల వైస్ ప్రిన్సిపా ల్ ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళా శాల మహిళా రక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మ హిళ లు తమ స్వీయ రక్షణకు సం బంధించిన రక్షణ చర్యల ను ఏ విధంగా తీసుకోవాలో అవగా హన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సర స్వతి మాట్లాడుతూ మహిళ లు ఆర్టీసీ, రైలు, ఇతర ప్రయా ణ మార్గాలలో ప్రయాణించేట ప్పుడు ప్ర మాదకర పరిస్థితు ల్లో సురక్షితంగా ప్రయాణించే లా తెలం గాణ పోలీస్ శాఖ వారు ప్రవేశ పెట్టిన ఉమెన్ సేఫ్ మొబిలిటీ ఆప్ ను ఏ విధంగా వినియో గించుకోవాలో తెలి పారు. ఈ కార్యక్రమంలో వి ద్యార్థిని, విద్యార్థులు, ఆధ్యా పకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సరస్వతి మాట్లాడుతూ మహిళలు ఆర్టీసీ, రైలు, ఇతర ప్రయాణ మార్గాలలో ప్రయా ణించేటప్పుడు జాగ్రత్తలు పా టించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో విద్యార్థిని విద్యార్థు లు ఆధ్యాపకులు పాల్గొన్నారు.



# వాంకిడి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా స్వతంత్ర అభ్యర్థి రొడ్డ శంకర్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రొడ్డ శంకర్ గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల మధ్య పాల్గొన్న ఆయన పలు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.



**సంక్షేమ హామీలు**

పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.10,000 నగదు సహాయం, 50 కిలోల బియ్యం అందజేస్తామని తెలిపారు.

వికలాంగులకు నెలకు రూ.3,000 పింఛన్‌తో పాటు అదనంగా రూ.1,000 అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజలు చెప్పిన సమస్యలను వారం రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**సాంస్కృతిక %-% పండుగల కార్యక్రమాలు**

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు డీజే బాక్సులు, చీరలను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. వినాయక చవితికి గ్రామంలో ఉన్న అన్ని మండపాలకు అవసరమైన లివిగ్రహాలను ఉచితంగా అందజేస్తామని చెప్పారు శంకర్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్, రేషన్ కార్డు అందేలా చూస్తానని చెప్పారు. ప్రతి వీధికి సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గ్రామంలో వారసంత ఏర్పాట్లు చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు అందిస్తామని వెల్లడించారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పదో తరగతి మరియు ఇంటర్ రెండో సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తామని చెప్పారు. వార్డు సభ్యులతో కలిసి పనిచేసి గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లి జిల్లాలోని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని శంకర్ తెలిపారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కొబ్బరి తోట చెట్టు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

# సమస్యలను పరిస్కరించాలని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై, ఎలక్ట్రీషన్ కార్మికుల ధర్నా

**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఇంజనీర్ విభాగంలోనీ వాటర్ సప్లై అలాగే ఎలక్ట్రీషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు ధర్నా ను నిర్వహించారు . అనంతరం మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల నుంచి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న వాటర్ సప్లై మరియు ఎలక్ట్రీషన్ వాళ్ళ పేర్లు రాష్ట్ర ప్రభుత్వం డాటా అప్రోవల్ కోసం అడగగా, ఇంజనీర్ విభాగంలోనీ వాటర్ సప్లై మరియు ఎలక్ట్రీషన్ వాళ్ల పేర్లు డేటా పంపకపోవడంతో అప్రోవల్ కాలేదన్నారు . మున్సిపల్ లో 354 మంది పనిచేస్తున్న విషయం మున్సిపల్ అధికారులకు తెలియదా..? అధికారులకు తెలిసినప్పటికీ నిర్లక్ష్యం వ్యవహరిస్తూ కేవలం 280 మంది మాత్రమే పనిచేస్తున్నట్టు సిడిఎంఎ కు డాటా అప్రోవల్ కోసం పంపించడం జరిగిందని చెప్పడం , ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 76 మంది కార్మికుల పేర్లు డాటాలో అప్రోవల్ కాకపోవడంతో వారు రోడ్డు మీద పడే పరిస్థితిని తీసుకొచ్చారని, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి తప్పిదాలను సవరించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు . ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న వాటర్ సప్లై మరియు ఎలక్ట్రీషన్ వాళ్ళ 76 మంది కార్మికుల పేర్లను పంపించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అప్రోవల్ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కార్మిక పక్షాన నిలబడాలని విజ్ఞప్తి చేశారు .అలాగే మున్సిపల్ కార్పొరేషన్లు పనిచేస్తున్నటువంటి 554 మంది ఔట్సోర్సింగ్ కార్మికులకు గత రెండు నెలల అక్టోబర్ నవంబర్ జీతాలు



రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని , ఈనెల 25న క్రిస్మస్ పండుగ ఉన్నందువలన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు నెలల జీతాలను ఈ నెల 20 వరకు అందేంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . 90 శాతం ఔట్సోర్సింగ్ కార్మికులు అద్దె ఇళ్లలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని, అద్దె కట్టలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అదేవిధంగా వారి పిల్లల విద్యార్థి బ్యాసం కోసం విద్యాసంస్థలలో డబ్బులు కట్టలేక దీన స్థితిలో ఉన్నారని , కనీసం నిత్యవసర సరుకులు కొని కుటుంబాన్ని పోషించుకుందాం అనుకున్న డబ్బులు లేక చాలా వరకు ఇబ్బంది గురవుతున్నారని ప్రతి ఒక్క విషయాన్ని క్లుప్తంగా మున్సిపల్ కమిషనర్ కు వివరించామని ,సమస్యలను పరిస్కరించకుంటే మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ స్పందిస్తూ, ఎం.ఎల్.ఎ గారితో,,జిల్లా కలెక్టర్ లతో మాట్లాడి పెండింగ్ లో ఉన్న జీతాలను 20 లోపు చెల్లిస్తామని తెలిపారు. అదేవిధంగా ఏ ఒక్క కార్మికున్ని కూడా తొలిగించే ప్రసక్తే లేదని కార్మికులు ఎవరు చెప్పిన మాటలు నమ్మకూడదని కమీషనర్ కార్మికుల సమక్షంలో స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సోయల్ ఖాన్, సలీం, పూరెల్ల హరీష్ , సంపత్ కుమార్, రోడ్డ మల్లేష్, శేఖర్, తిరుపతి , సుధమల్ల విక్రం గురువయ్య, దిలీప్, జానీ మియా, కార్మికులు పాల్గొన్నారు.

# బీసీ కులాల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మంచర్ల సదానందం

**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** బీసీ కులాల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మంచర్ల సదానందం ఎన్నికయ్యారు . హైదరాబాదులోని మల్కాజ్గిరి భరత్ నగర్ లో గల రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మంచర్ల సదానందం సోమవారం మంచిర్యాలలో మాట్లాడతూ, తన పై నమ్మకంతో మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఐలన్న కు కృతజ్ఞతలు తెలిపారు తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీ డిమాండ్ల సాధన లక్ష్యంగా పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా మేమెంతో మాకు అంత, రిజర్వేషన్ల సాధనే లక్షణంగా పనిచేస్తానని అన్నారు .





# అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

**నస్పూర్, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి:** నస్పూర్ లోని కస్తూరిభా గాంధీ విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎంఈఓ పద్మజ ఒక ప్రకటనలో తెలపారు. ఈ నెల 09నుండి 13వరకు నస్పూర్ ఎంఈఓ ఆఫీసులో దరఖాస్తులు అందించాలని, 7వ తరగతి వరకు చదవలని, 18%-%45సంవత్సరాల వయస్సు కలిగి దరఖాస్తుతో పాటు స్టడి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, 2ఫోటోస్‌తో ఎంఆర్సి నస్పూర్ లో ఇవ్వాలన్నారు.

# వాంకిడి మండల కేంద్రం లో శ్రీ సంతాజీ జానడే మహారాజ్ 104 జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలలో అఖిల తెలీకుల ఆరాధ్య దైవం శ్రీ సంతాజీ జానడే మహారాజ్ 104 జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహారాజ్ వారికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక భక్త సమాజం ఆధ్వర్యంలో వికాసాత్మక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా, మహారాజ్ సేవా స్ఫూర్తిని ప్రజలకు వివరించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులు సంతాజీ మహారాజ్ చూపించిన ధర్మపథాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమం వాంకిడి సర్పంచ్ అభ్యర్థి పేంటు యువనాయకుడు దీపక్ ముండే. అఖిల తెలీకుల సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# చెన్నూరు లయన్స్ క్లబ్ సేవలు అమోఘం, ఆదర్శనీయం

ముఖ్య అతిథి 320జి జిల్లా గవర్నర్ లయన్ కోదండరాం



**చెన్నూర్ ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** కేవలం 15 నెలల క్రితం ప్రారంభమైన చెన్నూరు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అమోఘమని ముఖ్య అతిథి 320జి జిల్లా గవర్నర్ లయన్ కోదండరాం ప్రశంసించారు. రీజియన్ - 11, జోన్ - 2 లోని చెన్నూరు లయన్ క్లబ్ ను డిస్ట్రిక్ట్ గవర్నర్ అధికారిక సందర్శన కార్యక్రమంలో భాగంగా చెన్నూరు కు విచ్చేసిన 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం ను సోమవారం చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి , క్లబ్ సభ్యులు పూర్ణకుంభం తో శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో జిల్లా గవర్నర్ లయన్ కోదండరాం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . వెయ్యి కి పైగా ఉచిత కంటి ఆపరేషన్ ను, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ల ద్వారా వందల మందికి అత్యవసర పరిస్థితిలలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి రక్తం సేకరించి మంచిర్యాలలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న బ్లడ్ బ్యాంక్ కు అందించారన్నారు . ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందివ్వడం, అగ్ని ప్రమాదంలో అన్ని కోల్పోయిన వారికి భరోసా కల్పిస్తూ వంట దినుసులు బట్టలు అందించారని, ఇలా సమాజం చేత మన్ననలు పొందే స్థాయికి ఎదిగారని ఆయన ప్రశంసించారు. క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి ముచ్చుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు బ్లాంకెట్స్ గవర్నర్ చేతుల మీదుగా అందించారు. ఈ సమావేశంలో జిల్లా కేబినెట్ కార్యదర్శి లయన్ సింగిరెడ్డి వాసుదేవరెడ్డి, మైక్రో కేబినెట్ డిస్ట్రిక్ట్ కార్యదర్శి డిజి ఆఫిషియల్ విజిట్స్ లయన్ గుండొజు లక్ష్మయ్య, జి.ఎల్ టి జిల్లా కో ఆర్డినేటర్ లయన్ ఇనుగుర్తి రమేష్ .మహిళా వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ బోయినపల్లి సరళ, రీజియన్ చైర్పర్సన్ లయన్ ఉస్కేమల్ల రాజేంద్ర ప్రసాద్ , జోన్ చైర్ పర్సన్ లయన్ మోదు%శీ%పురం వెంకటేశ్వర్,క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి,, కార్యదర్శి లయన్ సొడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ సభ్యులు బెల్లంపల్లి నాగరాజ గౌడ్, కట్ట సదానందం, బుద్దరపు ప్రకాశ్ బాబు, కప్ ప్రతాప్ సింగ్, సొడం సంతోష్, కట్ల మహేందర్, మంచాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# చనిపోయిన వ్యక్తి శరీరం పాడు కాకుండా ఉండడం కోసం బాడీ ఫ్రీజర్ అవసరము



**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా చెన్నూరు లయన్స్ కు సోమవారం 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపిల్లి వెంకటేశ్వర్ రావు లు హాజరు అయ్యారు . ఈ సందర్భంగా చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి , క్లబ్ సభ్యులు వారికీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో 2024- 25 లయనిస్టిక్ ఇయర్ లో జిల్లా గవర్నర్ పనిచేసిన లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, జిల్లా గవర్నర్ పనిచేసిన కాలంలో జాడి తిరుపతిని వ్యవస్థాపక అధ్యక్షులుగా చెన్నూరు లయన్స్ క్లబ్ ను ప్రారంభించడం జరిగినన్నారు. అతి తక్కువ కాలంలో సమాజములో సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు భరోసా కల్పిస్తూ అద్భుతమైన సేవలు అందించారని, పెర్మనెంట్ ప్రాజెక్టు భాగంగా క్లబ్ అధ్యక్షుని కోరిక మేరకు బాడీ ఫ్రీజర్ ను క్లబ్ కు అందజేస్తున్నామని తెలిపారు. గవర్నర్ లయన్ కోదండరాం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,.వ్యక్తి మరణించినప్పుడు వారి బంధువులు, ఆత్మీయులు చివరిసారిగా చూడడం కోసం చనిపోయిన వ్యక్తి శరీరం పాడు కాకుండా ఉండడం కోసం బాడీ ఫ్రీజర్ అవసరమని గ్రహించి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావుతో పాటు మరి కొంత మంది లయన్ సభ్యులు సహకరించిన విరాళములతో వచ్చిన ఈ బాడీ ఫ్రీజర్ ను గవర్నర్ చేతుల మీదుగా అడిస్తున్నట్లు తెలిపారు. చెన్నూరు లయన్స్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతికి అందించారు. ఈ కార్యక్రమంలో మైక్రో కేబినెట్ డిస్ట్రిక్ట్ కార్యదర్శి డిజి ఆఫిషియల్ విజిట్స్ లయన్ గుండొజు లక్ష్మయ్య, జి.ఎల్ టి జిల్లా కో ఆర్డినేటర్ లయన్ ఇనుగుర్తి రమేష్ .మహిళా వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ బోయినపల్లి సరళ, రీజియన్ చైర్పర్సన్ లయన్ ఉస్కేమల్ల రాజేంద్ర ప్రసాద్, జోన్ చైర్ పర్సన్ లయన్ వెంకటేశ్వర్,క్లబ్, మంచిర్యాల క్లబ్ సీనియర్ సభ్యుడు లయన్ రామాంజనేయులు,క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి,, కార్యదర్శి లయన్ సొడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ సభ్యులు బెల్లంపల్లి నాగరాజ గౌడ్, కట్ట సదానందం, బుద్దరపు ప్రకాశ్ బాబు, కప్ ప్రతాప్ సింగ్, సొడం సంతోష్, కట్ల మహేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025లో పాల్గొన్న సింగరేణి సంస్థ సిఎండి ఎన్. బలరామ్

**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక తెలంగాణా రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ పాల్గొన్నారు . సిఎండి తో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్ ) , చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి గ్లోబల్ సహకారాల్లో సింగరేణి పాత్రను బలోపేతం చేసే విధంగా ఈ సమ్మిట్ నిలిచిందని సింగరేణి అధికారులు అభిప్రాయపడ్డారు.





# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 8, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని కెరమెరి మండలం సావర్‌ఖేఢా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాల పరిశుభ్రత, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని తెలిపారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో బోధన ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన, మధ్యాహ్నం భోజనం నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది రాకపోకలు, సామగ్రి భద్రత, రవాణా, త్రాగునీరు, కూర్చోవడానికి సౌకర్యాలు, ఇతర లాజిస్టిక్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుడు శ్రీ సాయి ఈశ్వర చారికి శ్రద్ధాంజలి

**సిసిసి ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** బీసీ రిజర్వేషన్ 42 శాతం ఉద్యమం కోసం ఆత్మబలిదానం చేసుకున్న అమరుడు శ్రీ సాయి ఈశ్వర చారికి శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని బి సి అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్ క్లబ్ సిసిసి ప్రాంగణంలో నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు .ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , బ్రాంచ్ కార్యదర్శి బారుపాటి మారుతి, ట్రెజరర్ బద్రి బుచ్చయ్య లు , నాయకులు, సభ్యులు రఘురాం,ఎస్ ఇ, మల్లేష్, రాందాస్ (సేఫ్టీ ఆఫీసర్), వెంగళ కుమారస్వామి, నరేష్, మదన్, రమేష్, సాంబయ్య, తాళ్లపల్లి పవన్, సిద్ధం అజయ్, లక్ష్మణ్, వినోద్, దామోదర్, శ్రీకాంత్, తదితర బీసీ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ట్రస్ట్ ఆధ్వర్యంలో విశిష్టులకు జాతీయ గౌరవాలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 08( ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహిత్యం తో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడంతో పాటు తెలుగు ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతిభ గల వ్యక్తుల ప్రతిభ పాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు.అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీ లోని రాష్ట్రీయ ఏక్తా సమితిలో భాగమైన ఎన్ఎం కేంద్రంలో వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారిని పలు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఢిల్లీ కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్రావూరి ఓంకారా చారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మోహినీ కిషోర్, న్యూఢిల్లీ చెందిన ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ షరవూ డాక్టర్ నాగరాజా చారీ, రాష్ట్రంలోని మంచిర్యాలకు చెందిన డాక్టర్ బొడ్డు వైష్ణవి లు హాజరై, అవార్డు గ్రహీతలకు, పురస్కారాలు ప్రధానం చేశారు. ఈసందర్భంగా వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, ఢిల్లీ తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ



పురస్కారాలతో ఘనంగా సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విభాగంలో జిల్లా కు చెందిన జర్నలిస్టులు జాడ క్రాంతి కుమార్, మహమ్మద్ ఖాసీం లను లెజండ్రి పురస్కారాలతో సత్కరించగా, సామాజిక సేవా విభాగంలో జిల్లాకు చెందిన బత్తుల సరిత ను గ్లోబల్ ఎక్స్ లెన్స్ పురస్కారం అందించారు.విద్యారంగానికి సంబంధించి ఉన్నత విద్యను అభ్యసించిన డాక్టర్ బొడ్డు వైష్ణవి ని ఐకానిక్ పురస్కారంతో ఘనంగా సత్కరించి, జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు, అవార్డు గ్రహీతలు, పలువురు వక్తులు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ, వారి కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదామును సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.



భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల పహాడ్ గ్రామంలో ట్రైనీ బీట్ ఆఫీసర్ల క్షేత్ర పర్యటనలో భాగంగా

**డిసెంబర్ 8,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల అటవీ రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్ గ్రామంలో తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ 38వ బ్యాచ్ ట్రైనీ బీట్ ఆఫీసర్లు, క్షేత్ర పర్యటనలో భాగంగా ప్లాంటేషన్ ను విజయవంతం చేయడానికి తీసుకున్న చర్యలను, టైగర్ ట్రాకింగ్ చేస్తున్న విధానాన్ని ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్ ట్రైనీ బీట్ ఆఫీసర్లకు తెలియజేశారు. అడవుల అభివృద్ధి, వన్య ప్రాణుల సంరక్షణ మరియు ప్లాంటేషన్ ను విజయవంతం చేసిన విధానం అందరికీ ఆదర్శమని అకాడమీ డిప్యూటీ డైరెక్టర్





కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, బీట్ ఆఫీసర్లు నరేశ్, అరుణ్ రెడ్డి మరియు వాచర్లు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం , కమర్షియల్ టాక్స్ కార్యాలయం లలో మంచిర్యాల జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మంచిర్యాల లో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఇందులో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి , విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య , అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు లు పాల్గొన్నారు . మున్సిపల్ కార్పొరేషన్ , కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ లలో మొత్తం 97 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు . తదుపరి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు కలిపి ప్రతి రోజు మధ్యాహ్నం సమయంలో వారి యూనిట్ లలో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని ఈ నెల 10 లోపు సభ్యత్వంను పూర్తిచేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్ వార్డు ఆఫీసర్స్ మరియు మున్సిపల్ శాఖ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ 200 మంది కాంగ్రెస్‌లో చేరిక

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని కోమటి గూడ, దుబ్బాగూడ గ్రామాల నుంచి బీఆర్ఎస్‌కు చెందిన మొత్తం 200 మంది కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షురాలు సుగుణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ, ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ చేరికలు ఘనంగా నిర్వహించారు. కొత్తగా చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీ నాయకత్వం స్వాగతం పలికింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కాంగ్రెస్ ప్రారంభించిన పథకాలే అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగల సామర్థ్యం కాంగ్రెస్‌కే ఉందని వారు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై పెరిగిన అసంతృప్తి, గ్రామాల్లో అభివృద్ధి లోపం, హామీలు నెరవేరకపోవడం వంటి కారణాలతోనే తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కార్యకర్తలు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో జిల్లా యువజన అధ్యక్షులు గుండా శ్యామ్ స్థానిక నాయకులు మెంగజీ ఓబీసీ ప్రెసిడెంట్ జబరే గణేష్ గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు



# రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న జిల్లా ఎన్నికల యంత్రాంగం

**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలో రెండవ విడత జరుగనున్న సర్పంచ్ ,వార్డ్ సభ్యుల గ్రామ పంచాయితీ ఎన్నికలకు కూడా జిల్లా ఎన్నికల యంత్రాంగం సిద్ధం అవుతున్నారు. జిల్లాలోని ఈదు మండలాలు అనగా బెల్లంపల్లి , భీమిని, కన్నేపల్లి, కాసిపేట, నెన్నెల్ , తాండూర్ , వేమనపల్లి మండలాల్లో ఈనెల 14 న జరిగే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి కూడా ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే సోమవారం జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ తో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీ తగు సూచనలను , ఆదేశాలను జారీ చేశారు.

**రెండవ విడత 7 మండలాల్లో జరిగే ఎన్నికల వివరాలు**

రెండవ విడత ఈ నెల 14 న జరుగనున్న 7 మండలాల నామినేషన్ ప్రక్రియ కూడా పూర్తీ అయింది . నామినేషన్ ,విత్ డ్రా , ఏకగ్రీవాల తర్వాత మిగిలిన వాటికి ఎన్నికలు జరిగే సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సర్పంచు పదవికి జరిగే ఎన్నికల వివరాల ప్రకారం బెల్లంపల్లి మండలంలో 17 సర్పంచ్ ఎన్నికలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు .దాంతో మొత్తం 17 సర్పంచ్ ఎన్నికలకు 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు . భీమిని మండలంలో 12 సర్పంచ్ ఎన్నికలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు .దాంతో మొత్తం 12 సర్పంచ్ ఎన్నికలకు 38 మంది అభ్యర్థులు, కన్నేపల్లి మండలంలో 15 సర్పంచ్ ఎన్నికలకు ఒక్క గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయింది .దాంతో మొత్తం 14 సర్పంచ్ ఎన్నికలకు 36 మంది అభ్యర్థులు, కాసిపేట మండలంలో 22 సర్పంచ్ ఎన్నికలకు ఒక్క గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయింది .దాంతో మొత్తం 21 సర్పంచ్ ఎన్నికలకు 64 మంది అభ్యర్థులు, నెన్నెల మండలంలో 19 సర్పంచ్ ఎన్నికలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు .దాంతో మొత్తం 19 సర్పంచ్ ఎన్నికలకు 55 మంది అభ్యర్థులు, తాండూర్ మండలంలో 15 సర్పంచ్ ఎన్నికలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు . దాంతో మొత్తం 15 సర్పంచ్ ఎన్నికలకు 51 మంది అభ్యర్తులు, వేమనపల్లి మండలంలో 14 సర్పంచ్ ఎన్నికలకు ఒక్క గ్రామపంచాయతీ లో నామినేషన వేయలేదు . అలాగే ఒక్క గ్రామపంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు . దాంతో మొత్తం 13 సర్పంచ్ ఎన్నికలకు 40 మంది అభ్యర్తులు ఎన్నికల భరిలో నిలిచారు .వార్డ్ మెంబర్ల పదవకి జరిగే ఎన్నికల వివరాల ప్రకారం బెల్లంపల్లి మండలంలో 156 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 5 గురు ఏకగ్రీవం అయ్యారు . .దాంతో మొత్తం 151 వార్డ్ మెంబర్ల లకు ఎన్నికలకు 344 మంది అభ్యర్తులు పోటీలో ఉన్నారు . భీమిని మండలంలో 100 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 6 ఏకగ్రీవం అయ్యాయి .దాంతో మొత్తం 94 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 209 మంది అభ్యర్తులు, కన్నేపల్లి మండలంలో 130 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 15 ఏకగ్రీవం అయ్యాయి .దాంతో మొత్తం 115 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 259 మంది అభ్యర్తులు, కాసిపేట మండలంలో 190 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 48 వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం అయ్యారు. 133 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 349 మంది అభ్యర్తులు, నెన్నెల మండలంలో 158 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 8 వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం అయ్యారు.దాంతో మొత్తం 150 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 346 మంది అభ్యర్తులు, తాండూర్ మండలంలో 144 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 28 వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం అయ్యారు. దాంతో మొత్తం 116 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 320 మంది అభ్యర్తులు, వేమనపల్లి మండలంలో 118 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు ఒక్కరు మాత్రమె ఏకగ్రీవం అయ్యారు .3 వార్డ్ మెంబర్లకు కోసం నామినేషన్ వేయలేదు . దాంతో మొత్తం 114 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 232 మంది అభ్యర్తులు ఎన్నికల రంగం లో ఉన్నారు .రెండవ విడత జరిగే జిల్లా మొత్తంలోని 7 మండలాల సర్పంచ్ , వార్డ్ మెంబర్ల వివరాల ప్రకారం సర్పంచ్ పదవులు 114 కు 336 మంది అభ్యర్థులు 111 స్థానాలకు పోటీలో ఉండగా, వార్డ్ మెంబర్ల పరంగా మొత్తం 996 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 2059 మంది అభ్యర్తులు 873 స్థానాలకు పోటీలో ఉన్నారు .

# ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించండి..



**చెన్నూరు డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ ఇస్తున్నాడనే అక్కసుతో అగ్ర కులాలకు చెందిన పలువురు వ్యక్తులు సామాన్యులపై దాడులకు పాల్పడుతున్నారంటూ కోటపల్లి మండలం సిర్సా గ్రామస్తులు సోమవారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ తో పాటు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా స్థానికంగా చర్చనీయాంశం అయింది. నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న వేళ బీసీ సామాజిక వర్గానికి చెందిన పెద్దింటి పున్నం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన గుడిశెల బాపురెడ్డి అతని అనుచరులు పున్నంపై దాడికి పాల్పడ్డారని, మూడు రోజుల క్రితం కోటపల్లి పోలీస్ స్టేషన్లో పున్నంపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపించారు. సిర్సా గ్రామ పోలింగ్ కేంద్ర సమీపంలో అగ్రవర్ణ కులాలకు చెందిన వారే అధికంగా నివాస గృహాలు ఉన్న కారణంగానే గత రెండు దశబ్దాలుగా స్థానిక ఎన్నికల్లో దాడులు, ప్రలోభాలు, బెదిరింపులు, రిగ్గింగ్ వంటికి సాగుతున్నాయని, అలాంటి తరుణంలో మహిళలు, వృద్ధులు వంటి వారు ఓటు వేసేందుకు కూడా భయపడాల్సిన దుస్థితి నెలకొంటుందని, ఈ సారి జరిగే ఎన్నికల నేపథ్యంలో అయినా దాడులకు పాల్పడుతున్న అగ్రవర్ణ కులాలకు చెందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఎన్నికలు జరిగే క్రమంలో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసి ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఎన్నికల నేపథ్యంలో రెండు దశబ్దాలుగా ఓ మారుమూల గ్రామంలో జరుగుతున్న అకృత్యాలను కట్టడి చేయాలంటూ గ్రామస్తులే పోలీస్ కమీషనర్, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం ప్రస్తుతం జిల్లాలో దుమారం రేపుతుంది.

# ఎన్నికల నియామవాళి ఉల్లగించిన వ్యక్తులపై కేసు నమోదు.

**చింతలమానేపల్లి:డిసెంబర్ 08,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా బారేగుడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అబ్దుల్ రసీద్ తన కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో డబ్బా బారేగుడ గ్రామానికి చెందిన ఠాక్రె వర ప్రసాద్ ఠాక్రె నవీన్ అనే వ్యక్తులు ప్రచారాన్ని అడ్డుకుని గొడవకు దారితీశారని, అబ్దుల్ రసీద్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ,ఇస్లావత్ నరేష్ ఎస్సై తెలిపారు.

# ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎస్ జిఎఫ్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన మంచిర్యాల జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు



**మంచిర్యాల ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** కాగజ్ నగర్ లో జరిగిన ఎస్జి ఎఫ్ జోనల్ లెవెల్ బాక్సింగ్ టోర్నమెంట్- కమ్ సెలక్షన్స్ లో మంచిర్యాల జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు .అండర్ 14 సంవత్సరాల వయస్సు విభాగంలో 30 - 32 కేజీల్లో సాహిత్ పటేల్ -గోల్డ్ మెడల్ సాధించాడు . 32 - 34 కేజీల్లో షణ్ముఖ తేజ - గోల్డ్ మెడల్, 36 - 38 కేజీల్లో ఆర్ వర్షిత్ -గోల్డ్ మెడల్, 40 - 42 కేజీల్లో గౌరవ్ -గోల్డ్ మెడల్, 42 - 44 కేజీల్లో రిశ్వంత్ -గోల్డ్ మెడల్, అనుదీప్ 44 - 46 కేజీల్లో -గోల్డ్ మెడల్, 48 - 50 కేజీల్లో లక్ష్మీ నరసింహ- గోల్డ్ మెడల్, 38 - 40 కేజీల్లో సాయి ధీరజ్ -సిల్వర్ మెడల్ లను సాధించారు . ఇక అండర్ 19 సంవత్సరాల వయస్సు విభాగంలో 46 - 49 కేజీల్లో పి కార్తిక్ - గోల్డ్ మెడల్, 49 - 52 కేజీల్లో ఏ రక్షిత్- గోల్డ్ మెడల్ లను పొందారని జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ సిహెచ్ రాజేష్ తెలిపారు .అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను డి.ఈ.ఓ .ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ యాకూబ్ , అండర్ 19 ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బాబురావు లు కూడా అభినందించారు .

# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి ,8,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9 న తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 న ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే

**నిర్మల్, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## విద్యార్థుల భద్రత కోసం పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమం

**డ్రగ్స్, సెబర్ నేరాలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసుల చైతన్యం**

**డ్రగ్స్ భవిష్యత్తు నాశనం చేస్తాయి విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా పోలీస్ స్టేషన్ పరిధిలోని పీచర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశానుసారం ఈరోజు షి టీమ్, భరోసా అధికారులు,సిబ్బంది కలిసి ఏ.హెచ్.టి.యు (మానవ అక్రమ రవాణా యూనిట్ )ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలు,షీ టీమ్ పని తీరు భరోసా సెంటర్ సేవలు,ఆన్లైన్ మోసాల గురించి , మొబైల్‌లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్ మరియు ఆన్‌లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు.అంతే కాకుండా ఈవ్ టీజింగ్ నివారణ పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే ఎలా స్పందించాలి, డయల్ 100, షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను తెలియజేశారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరితో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి, మత్తు పదార్థాలను ఎప్పటికీ వాడకూడదు అనే ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వల్ల శారీరక మానసిక ఆరోగ్యం దెబ్బతినడం, భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, లక్ష్మణ చందా ఎస్ఐ శ్రీనివాస్,షి టీమ్ ఎస్ఐ సుమాంజలి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ క్షణం మీకోసం పనిచేస్తా బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఓస కవిత రాజు

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) :** బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో లక్ష్మణ చాంద గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ మనిషిగా ముందుకు వచ్చి పోటీ చేస్తున్న ఓస కవిత రాజును భారీ మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని అన్నారు. గ్రామంలో వారు ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసు కుంటూ వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇస్తూ ముందు కెళ్తున్నారు. రోజు రోజుకు బీజేపీకి ప్రజాదరణ పెరిగిపోతుందని గ్రామం అభివృద్ధి చెందాలంటే అది కేవలం బీజేపీ తోనే సాధ్యమని కత్తెర గుర్తు అభ్యర్థికే ఓటు వేయాలని అన్నారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషితో గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రతీ క్షణం కష్ట సుఖాల్లో ప్రజల మధ్యలో ఉండి తమ సొంతింటి బిడ్డగా సైనికుడిగా ముందుండి అండగా ఉంటానని ఎన్నికల




ప్రచారంలో అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు ప్రచారాన్ని నిర్వహిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ బీజేపీ అభ్యర్థిని ని భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తూ వార్డ్ మెంబర్లను కూడ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## పంచాయితీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):** అధికారులు సమన్వయం చే సుకొని ఎన్నికలు సమర్థ వం తంగా ప్రశాంత వాతారణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జడ్పీ స మావేశ మందిరంలో మూడు విడతల గ్రామపంచాయితీ ఎ న్నికల సూక్ష్మ పరిశీలకులు, జోనల్ అధికారులకు నిర్వహిం చిన శిక్షణ కార్యక్రమంలో ఆ యన పలు సూచనలు చేశా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఎన్ని కల సూక్ష్మ పరిశీలకులులకు ఒక గ్రామ పంచాయతీ కేటా యించడం జరుగుతుందని, ఆ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించి పరిశీలన చేయవలసి ఉంటుం దని తెలిపారు. ప్రతి ఒక్క మై క్రో అబ్జర్వర్ 28 కాలం ప్రొఫా ర్మాను విధిగా నింపాలని, పోల్ డే రోజు ఎప్పటికప్పుడు వివ రాలు తెలియజేయాలన్నారు. ఎలక్షన్ నిర్వహణ ను పూర్తి అ వగాహన చేసుకుని జరిగె ప్రతి అంశాన్ని నమోదు చేసి ఎన్నిక ల సాధారణ పరిశీలకులకు పంపించవలసి ఉంటుందని సూచించారు. పోలింగ్ డిస్ట్రి బ్యూషన్ కేంద్రం నుండి ఎన్నిక ప్రక్రియ పూర్తయి రిసెప్షన్ సెం టర్ కు వెళ్లేంతవరకు విధులు నిర్వహించవలసి ఉంటుందని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి రోడ్ల మరమ్మత్తులను పూర్తిచేయ డం జరిగిందని తెలిపారు. అదే విధంగా జోనల్



అధికారులకు 9 నుండి 10 పోలింగ్ కేంద్రాలు కేటాయించడం జరుగుతుంద ని, తన పరిధిలోని పోలింగ్ కేం ద్రాలలో మోడల్ కోడ్ అఫ్ కం డక్ట్ అమలు జరిగేలా చూడాల న్నారు. ఎస్.ఎస్.టి, ఎఫ్. ఎస్.టి బృందాలతో సమన్వ యము చేసుకుంటూ, పోటీ చేసే అభ్యర్థులను కలిసి ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. వీటి తో పాటు ఫోటో ఓటర్ స్లిప్ ల పంపిణీ నిర్వహణ, పోటీ అ భ్యర్థులు ఖర్చుల వివరాలు సంబంధిత అధికారులకు పం పే విధంగా అవసరమైన చర్య లు తీసుకోవాలని ఆదేశించా రు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకు లు టి. వెంకన్న, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్ష ణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహ ర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ ల క్ష్మణ్, అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

## బీర్ నంది సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి ) :** స్థానిక సర్పంచ్ ఎన్నికలు దగ్గర పడటంతో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జపటేల్ సోమవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సుడిగాలిలా కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు ప్రచారం నిర్వహించారు ఈ దరిమిలా మండలంలోని బీర్ నంది గ్రామంలో సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులను గెలిపించాలని ప్రజలనుకోరారు 10 సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని రెండేళ్ల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇ%శీ%డ్లు గ్రామాల్లో త్రాగునీరు సిసి రోడ్లు సన్న బియ్యం ధాన్యానికి 500 డ్వాక్రాకు పైలలకు రుణ సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నందున మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేసుకోవచ్చని తెలిపారు 11న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వలపర్చిన అభ్యర్థులకే ఓటు ఇవ్వాలని అన్నారు



# ఖానాపూర్ శ్రీరామ్నగర్ లా అక్రమ కట్టడం కూల్చి వేసిన మున్సిపల్ శాఖ

**ఖానాపూర్ డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ లోని శ్రీరామ్ నగర్ ప్రాంతంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిసరాల్లో గల అక్రమ కట్టడాన్ని మున్సిపల్ శాఖ అధికారులు సోమవారం సాయంత్రం కూల్చి వేశారు గత కొంతకాలంగా అక్కడ తాత్కాలిక రేకుల సెట్టర్ వేసుకొని వ్యాపారం చేస్తున్న వ్యక్తి తిరిగి దాని ముందర మరో షెడ్డు రోడ్డుకు సమీపంలో వేయడంతో గ్రామస్తులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు మున్సిపల్ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి రోడ్డుకు ఆనుకొని ఉండి ఇరుకవుతుందని గమనించిన అధికారులు వెంటనే దాన్ని కూల్చి వేయాలన్నారు దీంతో కొద్దిసేపు వ్యాపారస్తునికి మున్సిపల్ అధికారులకు వాగ్వివాదం జరగగ ఖానాపూర్ విడిసి అధ్యక్షులు సతీష్ రావు దేశ్పాండే తోపాటు లాండర్ కిషన్ మైలారపు గంగాధర్ అయిందాల జనార్ధన్ నాయిని సంతోష్ కాలేరు దివాకర్ కస్తూరి మహేందర్ భీమేష్ లోకేష్ గుమ్ముల రమేష్,జోగు నవీన్ తో పాటు శ్రీరాంనగర్ యువజన సభ్యులు తదితరులు అధికారులకు మద్దతు పలికి రోడ్డు ఇరుకవుతుందని వెంటనే కూల్చి వేయాలని వందల సంఖ్యల్లో గ్రామస్తులు చేరి షెడ్ను తీయించారు.

**గోదావరి తీరం వరకు రోడ్డు వెడల్పు చేయాలి వీడిసి డిమాండ్**

ఖానాపూర్ పట్టణంలోని గోదావరి నది తీర ప్రాంతంలోని వైకుంఠ ధామం తో పాటు, రేణుక ఎల్లమ్మ, తాతమ్మ గుడులు, గోదావరిని అనుకొని శివ గంగా గౌరి ఆలయం శ్రీ రుక్మా సమేత విఠలేశ్వర ఆలయం. వీరాంజనేయ మహాలక్ష్మి ఆలయాలు ఉన్నాయి దీనికి తోడు వ్యవసాయ



భూములు గోదావరి తీరానికి ఇరువైపులా ఉండడంతో వ్యవసాయదారులు వందల సంఖ్యలో పొలం పనులతో పాటు ఆలయలకు శుభకార్యాలలో భాగంగా పుట్టు వెంట్రుకలు తెప్ప గోదావరి మొక్కుబడులు ఎల్లమ్మ జాతర శివరాత్రికి వేలాది సంఖ్యలో భక్తులు పుణ్య స్థానాలు ఆచరించడం జరుగుతుంది అలాగే ఎవరైనా మరణించినట్లయితే ఇదే గోదావరి తీరానికి వైకుంఠ దామానికి శవాన్ని దహనంతో పాటు ఈ ప్రాంతంలోనే కననం కూడా చేస్తారు వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు, హార్వెస్టర్లతో పాటు తదితర ఇంధన వ్యవసాయ సామాగ్రికి చెందిన వాహనాలు ఈ ప్రాంతంలోనే పోవడం వల్ల సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి గోదావరి తీరం వరకు ఇరుకైన ప్రదేశం ఉండడంతో ఇబ్బందికర పరిస్థితి రైతులతో పాటు ప్రజలకు ఏర్పడు తుందని ఖానాపూర్ గ్రామ బుద్ధి కమిటీ ఆరోపించారు రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా శ్రీరామ్ నగర్ కెనాల్ నుంచి గోదావరి తీరం వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ ను సంబంధిత అధికారులను స్థానిక ఎమ్మెల్యేను కోరుతున్నారు

# సర్పంచ్ గా ఒక అవకాశం ఇవ్వండి

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి**

**తరోడ (బి )గ్రామ సర్పంచ్ అభ్యర్థి బండి పొచ్చన్న**

**ఆదిలాబాద్ టౌన్ , డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) :** గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి బోరజ్ మండలం తరోడ(బి ) గ్రామ సర్పంచుగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి బలపరిచిన అభ్యర్థి బండి పొచ్చన్న అన్నారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో నిలిచింది మంచి లక్ష్యంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడం కోసమే నని తరోడ గ్రామస్తులు నన్ను ఆశీర్వదిస్తే నిరంతరం వారికి అందు బాటులో ఉండి గ్రామానికి ఏ అభివృద్ధి పనులు కావాలో



తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ముందుకెళ్లి గ్రామన్ని అభివృద్ధి చేసి చూపిస్తా నని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను, నా వార్డు సభ్యులను ఆశీర్వదించి మెజారిటీతో గెలిపించాలని అని అన్నారు.

# అధికార పార్టీ బలపర్చిన వారి ని గెలిపిస్తే నే అభివృద్ధి

**సర్పంచ్ ఎన్నికల ప్రచారం బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**మావల, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థు లను గెలిపిస్తే నే అభివృద్ధి సా ధ్యమవుతుందని బోరంచు శ్రీ కాంత్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రా మపంచాయితీ సర్పంచ్ ఎన్ని కల ప్రచారంలో భాగంగా తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాం త్ రెడ్డి మావల పంచాయితీ ప రిధిలో సోమవారం ప్రచారం చేపట్టారు. అధికార పార్టీ బల పర్చిన మావల గ్రామపంచా యితీ సర్పంచ్ అభ్యర్థి ధర్మపు రి చంద్రశేఖర్, 10 వ వార్డు మెంబర్ అభ్యర్థి కొత్తపల్లి అడే ళ్లు, 8 వ వార్డు మెంబర్ అభ్య ర్థి బిరుకూరి లస్మన్న, 7 వ వా ర్డు మెంబర్ అభ్యర్థి కళావతి గంగన్న, 9 వ వార్డు మెంబర్ అభ్యర్థి ఆరె గంగన్న లకు మ ద్దతుగా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇం టింటికీ తిరుగుతూ వారివారి కేటాయించిన గుర్తులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలి పించాల్సిందిగా కోరారు. అధి కార పార్టీ బలపర్చిన అభ్యర్థు లను గెలిపిస్తేనే అభివృద్ధి సా ధ్యమవుతుందని, ఇటీవల రే వంత్ రెడ్డి పర్యటనతో జిల్లాకు వరాల జల్లు కురిపించారని గు ర్తుచేశారు. 11 వ తేదీన జరిగే ఎన్నికల్లో వారికి ఘన విజయా న్ని అందించాలని అభ్యర్థించా రు.





# మావాలా సమీపంలో 20 నిముషాలు నిలిచి పోయిన వాహనాలు.

మావాలా, డిసెంబర్ 08 ( ప్రజ్యాజ్యోతి ) : ఆదిలాబాద్ జిల్లా మావాలా గ్రామ పంచాయతీ పరిధిలో నుండి 44 వ జాతీయ రహదారి మూడు కిలోమీటర్ల వరకు దాదాపు 20 నిమిషాల పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది, జాతీయ రహదారి పై గత మూడు రోజుల నుండి రోడ్డు పై చేపడుతున్నటువంటి మరమ్మతులు తుతూ మంత్రంగా జరగడంతో ట్రాఫిక్ కు చాలా ఇబ్బంది కరంగా మారింది,ఈ ట్రాఫిక్ వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రయాణికులు హర్షం వ్యక్త%శీ% చేస్తున్నారు,రహదారి పనులు వెంటనే వేగవంతం చేయాలనీ ప్రయాణికులు, మావాలా గ్రామ ప్రజలు %చీనాా×% సిబ్బందికీ తెలియచేసారు.

# గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ నే గెలిపించండి

**సర్పంచ్ అభ్యర్థి టాక్రె అశోక్ రావ్ కత్తెర గుర్తుకే ఓటు వేయండి**



**అదిలాబాద్ టౌన్ డిసెంబర్ 8 ( ప్రజాజ్యోతి ) :** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన బేల మండలం బెదోడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి టాక్రె అశోక్ ఆదివారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ, ప్రచారంలో పాల్గొన్న ఆయన గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నన్ను గెలిపించండి , గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను , నేను సర్పంచ్ గా 1995 నుండి 2001 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే పనిచేసినపుడు గ్రామ అభివృద్ధి జరిగిందని , 25 సంవత్సరాలు కాంగ్రెస్ లోనే ఉన్నానని అధికారం ఉన్న లేకున్నా గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉన్నానని, ప్రభుత్వం తీసుకొస్తున్న ఇందిరమ్మ ఇండ్లు , ఉచిత బస్సు ప్రయాణం , ఉచిత కరెంటు వంటి పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయన్నాడు. ఈ ప్రజా పాలన కొనసాగడానికి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు . ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు . బెదోడ గ్రామ ప్రజలు 14-12-2025 న కత్తెర గుర్తుకే ఓటు వేసి నన్ను గెలిపించగలరని కోరుతున్నాను.



# సిరికొండలో హోరెత్తిన పంచాయతీ పోరు



హోరా హోరీ గా త్రిముఖ పోరు



**బిఆర్ ఎస్, కాంగ్రెస్ బల పరు స్తున్న అభ్యర్థుల మధ్యే జోరు**

**సిరికొండ, డిసెంబర్ 8, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో ఓరాహోరి గా పంచాయతీ ఎన్నికల ప్రచా రం కొనసాగుతోంది. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొలది సిరికొండలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతుంది. ఇంటింటా వి స్తృతంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. సిరికొండ గ్రామపంచా యతీకి ముగ్గురు అభ్యర్థులు హోరాహోరీగా పోటీ పడుతు న్నారు. బిఆర్ ఎస్ పార్టీ బల పరుస్తున్న మాజీ సర్పంచ్ ఓరు గంటి పెంటన్న తోపాటు కాంగ్రె స్ పార్టీ బలపరుస్తున్న, యువ కుడు బొద్దు దత్తాత్రి, బిజెపి నా యకులు, స్థానిక యువకులు మద్దతు నిస్తున్న, సీనియర్ జ ర్నలిస్ట్ కత్తెర్ల మహేష్ లు ఓరా హోరిగా సర్పంచ్ సీటు కోసం పోరాడుతున్నారు. ఓరు గంటి పెంటన్న ఆయన రెండు దఫా లుగా సర్పంచ్ గా చేసిన కాలం లో జరిగిన అభివృద్ధిని న మ్ముకొని ప్రచారం నిర్వహిస్తుం డగా బొద్దు దత్తాత్రి చేసిన ప్ర జాసేవ పై నమ్మకం తో బరిలో దిగారు. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వస్తున్నానని తన ను ఆదరించాలని దత్తాత్రి కోరు తున్నారు. మహిళా సంఘాల కు తన సేవా కార్యక్రమాలు అందించారు. ఇందిరా క్రాంతి పథంలో మహిళలను సంఘటి తం చేస్తూ వారికి విస్తృత సేవ కార్యక్రమాలు అందించారు. ఈ నేపథ్యంలో మహిళల ఓట్ల పై నమ్మకంతో ఆయన సర్పం చ్ బరిలో దిగారు. ఇదిలా ఉం డగా సీనియర్ జర్నలిస్ట్ కత్తెర మహేష్ తాను చేసిన జర్న లిజాన్ని నమ్ముకుని రంగంలోకి ది గారు. జర్నలిజం చేస్తుండ గానే ఆయన ప్రజలకు అందించిన సేవలను నమ్ముకుని యు వకులంతా, పేద ప్రజలంతా తమ వెంట ఉంటారంటూ ఎన్నికల బరిలో దిగి విస్తృత ప్రచారం ని ర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్ని కల ప్రచారాన్ని తలపించే విధం గా పంచాయతీ ఎన్నికల ప్రచా రం నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ఎన్నికల రథాలను ఏర్పాటు చే సి వీధి వీధి నా ప్రచారాన్ని హో రెత్తిస్తున్నారు. సువ్వానేనా అ న్న ట్లుగా ప్రచారం కొనసాగు తోంది. ఈ ముగ్గురు కూడా ప్ర జాసేవే లక్ష్యంగా పనిచేస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. అంతేకాకుండా సిరికొండ ను ఆ దర్శ గ్రామ పంచాయతీగా తీ ర్చి దిద్దు తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ఇంటింటికి వె ళ్లి ఓటును అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా మహిళల ఓట్లకు గాలం వేస్తున్నారు. మహిళల ను అన్ని రంగాల్లో ఆర్థికంగా అ భివృద్ధి అందించేందుకు ప్రభు త్వం అందించే ప్రతి సంక్షేమ ప థకాన్ని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. అంతేకాకుండా ప్రత్యేక నిధులు సమకూర్చి సిరికొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామ న్నారు. ఇదిలా ఉండగా సిరి కొండ మండలంలోని పలు గ్రా మపంచాయతీలో కూడా ప్ర చారం విస్తృతంగా కొనసాగు తోంది. ఇదివరకే మండలంలో ఏడు గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు జరగగా మ రో 12 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నా యి. ఈ 12 గ్రామపంచాయతీలో సైతం పోటీ గట్టిగానే జరుగుతుంది. ఎప్పుడు జరగని రీతిలో ఎన్ని కల ప్రచారం హోరెత్తి నిర్వహి స్తున్నారు. ధన ప్రవాహం కూ డా పారుతుంది. ఎప్పుడు పెట్ట ని విధంగా ఈ ఎన్నికల్లో ఎన్నిక ల ఖర్చులు ఎక్కువ గానే వెచ్చి స్తున్నారు. అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ప్రచారం ని ర్వహిస్తున్నారు. మద్యం, డ బ్బుతో ఓటర్ల ను ప్రభావితం చేసే దిశగా పయనం చేస్తున్నా రు. ఇదివరకే ఒప్పందాలు కూడా పూర్తయినట్లు తెలు స్తోంది. చివరి రోజున పెద్ద ఎ త్తున మద్యం అందించేందుకు ఏర్పాటు చేసుకున్నట్లు సమా చారం. పోలింగ్ తేదీ దగ్గర ప డుతున్న కొలది రాజకీయ వేడి మరింత రాజుకుంటుంది. గ్రా మాల్లో ఎక్కడ చూసినా ఎ న్నికల ప్రచారమే కనిపిస్తోంది. వ్యవసాయ పనులను సైతం పక్కనపెట్టి వివిధ పార్టీల నా యకులు యువకులు, పెద్ద ఎత్తున ఈ ప్రచారంలో నిమ గ్నమయ్యారు. తామంటే తా ము ఎన్నికల బరిలో గెలవాల న్న పట్టుదలతో ముందుకు క దులుతున్నారు. సిరికొండ గ్రా మపంచాయతీకి జరుగుతున్న పోరులో మాజీ సర్పంచ్ పెంట న్న ఉంగరం గుర్తుతో తమ ప్ర చారాన్ని నిర్వహిస్తుండగా బొ ద్దు దత్తాత్రే క్రికెట్ బ్యాట్ తో త న ప్రచారాన్ని ముమ్మరం చేశా రు. ఇదిలా ఉండగా సీనియర్ జర్నలిస్ట్ కత్తెర్ల మహేష్ తన ఇంటి పేరుతో వచ్చిన కత్తెర గుర్తు తో ప్రచారాన్ని హోరెత్తి స్తున్నారు. హోరాహోరీగా జరిగిన ఈ ప్రచారంలో ఎవరు గెలుస్తారో వేచి చూడాల్సిందే మరి.

## మాజీ జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ను పరామర్శించిన నాయకులు

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఓస రాజేశ్వర్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఇంట్లో విశ్రాంతి పొందుతున్న సందర్భంగా ఈ విషయాన్ని తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ బీఆర్ ఎస్ ఇన్చార్జ్ రామ్ కిషన్ రెడ్డి, ముధోల్ బీఆర్ ఎస్ ఇంచార్జ్ లోలం శ్యాంసుందర్, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఓస రాజు, మహేష్ లు సోమవారం రోజున వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.






## ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సుకన్య రజనీకాంత్

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** లక్ష్మణ చాంద గ్రామపంచాయతీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుకన్య రజనీకాంత్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు పొందాలంటే ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ని భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామానికి మంచి పనులు చేస్తూ నిరంతరం ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తూ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమని రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. అందులో మహిళలకు భద్రత, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, పెన్షన్లు, ప్రతి వర్గానికి ఆర్థిక చేయూత, అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఈ పథకాలన్నీ పొందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఫుట్ బాల్ గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు ఆశీస్సులతో లక్ష్మణ చాంద మేజర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారంలో తెలిపారు. పిలవగానే వచ్చి ప్రజల మధ్యలో మమేకమై వారి కష్టసుఖాల్లో తోడుంటానని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో కార్యకర్తలతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు తిరుగుతూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా భారీ మెజారిటీతో నన్ను గెలిపించి నా వార్డు సభ్యులను కూడా మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు.

## గ్రామ అభివృద్ధి కోసం వస్తున్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి




**లక్ష్మణ చాంద, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి లక్ష్మణ చాంద గ్రామ సర్పంచుగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి ఓస మౌనిక మహేష్ అన్నారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో నిలిచింది మంచి లక్ష్యంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడం కోసమే నని లక్ష్మణ చాంద గ్రామస్తులు నన్ను ఆశీర్వదిస్తే నిరంతరం వారికి అందు బాటులో ఉండి గ్రామానికి ఏ అభివృద్ధి పనులు కావాలో తెలుసుకొని అందరి సహకారంతో ముందుకెళ్లి అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పని చేసి అభివృద్ధి చేసి చూపిస్తా నని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మా మామయ్య ఓస భీమన్న వారు అందించిన రాజకీయ స్ఫూర్తి తోనే సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను నా వార్డు సభ్యులను ఆశీర్వదించి మెజారిటీతో గెలిపించాలని కోరు కున్నారు.